ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Wednesday, April 14, 2010 13: 47 hrs IST



# 'తాల్' ఉగాది వేడుకలు




లండన్, న్యూస్‌టుడే: లండన్ తెలుగు సంఘం(తాల్) ఆధ్వర్యంలో వికృతినామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం లండన్‌లోని బ్రెంట్ టౌన్ హాలులో ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డికి, ఇటీవల ప్రమాదంలో మ్రతి చెందిన వారికి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. వేడుకలకు లండన్ ఉప-మేయర్ రిచర్డ్ బార్న్స్, బ్రెంట్ కౌన్సిల్ మేయర్ జిం సల్లివన్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఛైర్మన్ ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రాజ్యసభ మాజీ సభ్యుడు, రాష్ట్ర హిందీ అకాడమీ ఛైర్మెన్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. 'తాల్' అధ్యక్షుడు దాసోజు రాములు సంఘ కార్యక్రమాలను సభికులకు వివరించారు. లక్ష్మీప్రసాద్, బుద్ధప్రసాద్ మాట్లాడుతూ 'తాల్' నిర్వహిస్తున్న సేవలను కొనియాడారు. 'తాల్ సాంస్కృతిక కేంద్రం', సి.పి.బ్రౌన్ సమాధి జీర్ణోద్ధరణ, తదితర కార్యక్రమాల ద్వారా తెలుగు భాషాభివ్రద్ధికి చేస్తున్న కృషికి తమ వంతు సహకారాన్ని అందించనున్నట్లు చెప్పారు. 'తాల్' జీవిత సాఫల్య పురస్కారాన్ని అల్లూరి శ్రీనివాస్, నటనా పురస్కారాన్ని ధర్మవరపు సుబ్రహ్మణ్యం, గాన పురస్కారాన్ని గజల్ శ్రీనివాస్, నృత్య పురస్కారాన్ని కె.వి.సత్యనారాయణలు అతిధుల చేతుల మీదుగా అందుకున్నారు. కె.వి.సత్యనారాయణ బృందం ప్రదర్శించిన కూచిపూడి న్రత్య రూపకం, గజల్ శ్రీనివాస్ కచేరీ, నటి రజిత, ధర్మవరపు సుబ్రహ్మణ్యం హాస్య నాటిక, శ్రీరామచంద్ర, మాళవికల సంగీత గానం ఆహుతులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన ఫ్యూషన్ డ్యాన్స్, భరత నాట్యం, మిమిక్రీ, పాటల పోటీలు, కర్ణాటక సంగీత కచేరీ, ముఖాభినయ కార్యక్రమాలు అలరించాయి. 'తాల్' కార్యవర్గ సభ్యులు బోయల్ల రామానాయుడు, గోవర్ధన్ రెడ్డి, కాజ ప్రభాకర్, నామా రమణరావు, చదలవాడ మహేష్ కుమార్, వనం శ్రీధర్, పరిగి సురేందర్ రెడ్డి, కోటా మల్లేష్, కందుకూరి సూర్య, పగడాల సత్యేందర్, బి.సంజయ్, మేడిశెట్టి శ్రీధర్, అనిత, శ్రవణ్ కుమార్, అచరణ్ రెడ్డి, రాగసుధ తదితరులు అతిధులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.

U2guntur.com
TeluguMarriages.Com
55K Profiles

జిహాదీలకు సన్నిహితంగా ఆమ్నెస్టీ

బాలుడి కిడ్నాప్ - దారుణహత్య

ఆన్‌లైన్ వార్తాసంస్థకు తొలిసారిగా పులిట్జర్

పోలండ్ అధ్యక్షుడి భార్య మృతదేహం గుర్తింపు

ప్రముఖులకే పెద్దపీట

శ్రీవారికి 9 కిలోల బంగారం వితరణ

నేడు జీఎస్ఎల్‌వీ ప్రయోగానికి కౌంట్‌డౌన్ ప్రారంభం

నవ్వండి.. ఎక్కువకాలం జీవించండి

ఒక స్కూలు, 39 భాషలు..!!

తాజ్‌కూ మాంద్యం సెగ!

నీ వెంటున్నది ఏ పార్టీ వారో? : చంద్రశేఖర్

నన్ను ఆదరిస్తున్నారు

'పైల'కు వీడ్కోలు

ఖమ్మం నివేదిక అందకే...

జాతీయ హోదా ఆలస్యం

మూలకణాల మనుగడకు ఢోకాలేదు!

ఓటర్ల జాబితా తాత్కాలిక సవరణ

జగన్ పర్యటనకు ఎలా అనుమతించారు?

విభజన పరిష్కారం కాదు

'ఓదార్పు'లో సమైక్యాంధ్ర ప్రచారం

కృష్ణా ట్రైబ్యునల్‌పై అఖిలపక్షం నిర్వహించాలి

రూ.2900 కోట్ల వసూలుపై ధ్యాసలేదా?

మేటాన్‌కు బిల్లులు చెల్లించొద్దు

నాగవైష్ణవి కేసులో నిందితుడికి నార్కో అనాలసిస్ పరీక్షలు










మహారాష్ట్ర

ఒరిస్సా

తమిళనాడు

Cartoon Archives










పోలీస్ హింసల్లో రాష్ట్రానిది ఐదో స్థానం
ఏసీబీ వలలో అవినీతి చేప
కొల్లేరు అభయారణ్యం కుదింపునకు పర్యావరణ అనుమతి నిరాకరణ
బీఎస్ఎన్ఎల్ కొత్త ఆఫర్లు
ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ రాయితీ గడువు పొడిగింపు
ఏక విద్యార్థి పాఠశాల!
స్పాట్ రేట్ల పెంపునకు ఆర్థిక శాఖ ఆమోదం
'తాల్' ఉగాది వేడుకలు
మూడు రోజుల్లో రూ. 30 కోట్ల నష్టం
చిత్రవార్తలు
అందరి బంధువయా!



|| PREVIOUS||NEXT|| BACK || TOP ||




Print This Page

Copyright 2010 © Ushodaya Enterprises Pvt. Ltd., All Rights Reserved.
For Marketing enquiries contact 9848880611 or Mail :Marketing@eenadu.net